Name : ........................................................................... Section : ............. Roll No : ..........................

C - 15



*Real Life*

Telugu Vachakam - 5

# HALF-YEARLY EXAMINATIONS

## Telugu Vachakam

MARKS 70

**Class : V** **Time : 2 Hours**

***Syllabus***

Lessons : 1 to 18

School Stamp

### PART – A

**I. క్రింది ప్రశ్నలలో ఐదు ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యాల్లో జవాబులు వ్రాయండి. (5 × 3 = 15)**

1. కొబ్బరిబోండాలను గురించి వ్రాయండి.
2. హీనుడు ఏది విడువలేడు ?
3. మనదేశాన్ని ధర్మబద్ధంగా పాలించిన చక్రవర్తులు ఎవరు ?
4. సమ్మక్కకు ఎంతమంది సంతానం ? వారి పేర్లు ఏమిటి ?
5. రాజు మాటలు విని ముదుసలి కాపు ఏమి చెప్పాడు ?
6. బక్రీద్ పర్వదినం దేన్ని ప్రబోధిస్తుంది ?
7. వీర పురుషులు ఎవరు ?
8. హృదయ విషాదకరమైన దృశ్యం ఏది ?

**II. క్రింది ప్రశ్నలలో మూడింటికి నాలుగు లేక ఐదు వాక్యాల్లో జవాబులు వ్రాయండి. (3 × 6 = 18)**

1. బ్లూక్రాస్ సంస్థ జంతువుల కోసం ఏమి చేస్తుంది ?
2. 'భువనవిజయం' గురించి వ్రాయండి.
3. మేరీమాత గుడిని గూర్చి వ్రాయండి.
4. సికింద్రాబాద్ నిర్మాణం గురించి వ్రాయండి.
5. రెడ్‌క్రాస్ సంస్థను ఎవరు, ఎప్పుడు స్థాపించారు ?

**III. నీకు నచ్చిన జంతువు ఏది ? ఎందుకు ? సొంతమాటల్లో వ్రాయండి. (10)**

**(లేదా)**

**నీవు చూసిన విహారయాత్రాస్థలం గురించి మిత్రునికి లేఖ వ్రాయండి.**

**IV. క్రింది వానిలో ఒక పద్యాన్ని పూరించండి. (1 × 5 = 5)**

1. కూరిమిగల ............................. సుమతీ !
2. చేతులకుఁ ............................. సుమతీ !

**V. క్రింది పద్యానికి భావం వ్రాయండి.** **(5 × 1 = 5)**

కోకిలమ్మ చేసుకున్న పుణ్యంబేమి ?
కాకి చేసుకున్న కర్మమేమి ?
మధురభాషణమున మర్యాద ప్రాప్తించు
లలిత సుగుణజాల ! తెలుగుబాల.

**VI. క్రింది వాక్యాల్లోని కర్త, కర్మ, క్రియలను పట్టికలో గుర్తించుము.** **(7)**

1. వాణి వంట వండింది.
2. విజయ పాఠం రాసింది.
3. అమ్మ ఊరు వెళ్ళింది.
4. లలిత బొమ్మలు చేసింది.
5. రాము చిత్రం చుశాడు.

| కర్త | కర్మ | క్రియ |
|---|---|---|
| | | |

**VII. క్రింది వాక్యాల్లోని లింగాలను గుర్తించి పట్టికలో వ్రాయండి.** **(5 × 1 = 5)**

1. లత, రాము బడికి వెళ్ళారు.
2. అక్క, అన్న బొమ్మను చూశారు.
3. లత, రాము పాఠం చదివారు.
4. రమ రవితో చిత్రం వేస్తుంది.
5. రాము పుస్తకాన్ని బల్లపై పెట్టాడు.

| | పుంలింగం | స్త్రీలింగం | నపుంసకలింగం |
|---|---|---|---|
| **1.** | | | |
| **2.** | | | |
| **3.** | | | |
| **4.** | | | |
| **5.** | | | |

**VIII. క్రింది వాక్యాలను అర్థవంతంగా వ్రాయండి.** **(5 × 1 = 5)**

1. రాముడు అడవికి వెళ్ళింది. జ. ........................................
2. అన్నయ్యతో అక్క వచ్చాడు. జ. ........................................
3. రాణి పుస్తకం చదువుచున్నాడు. జ. ........................................
4. గోపి, రాణి కలిసి వచ్చింది. జ. ........................................
5. సీత, లత కలిసి పాట పాడింది. జ. ........................................

✪✪✪